# చంపుకోవడం మన సంస్కృతి కాదు

## ఎంపి, ఎమ్మెల్యే ఒక్కసారి పెద్ద రఫీ కుటుంబాన్ని పరామర్శించాలి

## వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి





**బుచ్చి మే 5 ప్రభాతవార్త** కోవూరు నియోజకర్గం డెల్టా ప్రాంతం, ఇక్కడ ప్రజలు చాలా సున్నిత మనస్సు కలిగిన వారు అటు వంటి నియోజకర్గంలో చంపుకోవడాలు,హత్యలు చేయడం వంటి సంస్కృతి లేదని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు వైసిపి పార్టీకి చెందిన పెద్ద రఫీని అతికిరాతకంగా చంపడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ హత్య వెను ముగ్గురు ప్రముఖులు ఉన్నారు.వారిని బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చిత్తశుద్దితో విచారణ జరిపించి హత్యకు కారణమైన వారిని, ఇందుకు కారణమైన ఆ ముగ్గురు ప్రముఖులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ హత్యను ఎంపి,ఎమ్మెల్యే ప్రేరేపించారని అనడం లేదని ఆయన స్పష్టం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వ్యక్తిగతంగా చాలా మంచి వ్యక్తి దాన ధర్మాలు చేస్తుంటారు.ఆయన వైసిపిలో మాతో కలిసి పనిచేశారు. చిన్న కారణం చేత పక్కకు వెళ్ళి పోయారు. అని అన్నారు. ఒక్కసారి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒక్కసారి పెద్ద రఫీ కుటుంబాన్ని పరామర్శించి ఆ చిన్న బిడ్డల్ని చూస్తే అసలు విషయం వారికే తెలుస్తుందని అన్నారు. పెద్ద రఫీ కుటుంబాన్ని చంపినవారు తెలంగాణా కి చెందిన వారని వారిని ఈ జిల్లా నుండి తరిమి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద రఫీ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. నేను పరామర్శించడానికి వెళ్ళినప్పుడు ఎస్‌ఐ,డిఎస్‌పికి పోన్ చేశాను. ఎమ్మెల్యేగారు దోషులను ఖచ్చితంగా శిక్షించమని చెప్పారని వారు నాకు చెప్పారు.నేను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. 2019 వైసిపి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో మా పార్టీనాయకుడు తెలుగుదేశం పార్టీ నాయకులుగా ఉన్న పుట్టా సుబ్రమణ్యంనాయుడుపై దాడి చేస్తే నేను క్షమాపణ చెప్పానని ఆయన స్పష్టం చేశారు. పెద్ద రఫీ హత్య కేసు సంఘటనలో రంతుల్లా (పచ్చాలు ),ఖాదర్‌బాషా (చిక్కిం) , ఆరఫీ ( బాజీ) పఠాన్ ఖాదర్‌బాషా,యాసిన్ ,మస్తాన్ వలి ఈ సంఘటనకు సంబందించిన వారు అని స్పష్టం చేశారు. పోలీస్ డిపార్టుమెంట్ పూర్తి స్దాయిలో దర్యాప్తు చేస్తే ఈ హత్య వెనుక వున్న ఆముగ్గురుని వెలికి తీయాలని డిమాండ్ చేశారు.అనంతరం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతి రావు మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విపిఆర్ పౌండేషన్ పేరుతో కాలువలు పూడిక తీస్తే ఇంచార్జిలు 7.5 కోట్లు బిల్లులు చేసేందుకు రంగం సిద్దం చేశారని ఆయన విమర్శించారు. రైట్ ఇన్‌ఫర్మషన్ యాక్ట్ ద్వారా పూర్తి వివరాలు తెప్పించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే వెనుక ఏమి జరుగుతుందో ఆమెకు తెలియడం లేదని అన్నారు. వాస్తవాలను విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వైసిపి టౌన్ అద్యక్షులు షేక్ షాహుల్,కౌన్సిలర్లు యానాదిరెడ్డి, షేక్. షకిలాబేగం,డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్ కంతా అనంతమ్మ, ఇస్కపాళెం నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్, రసూల్, బాలశంకర్‌రెడ్డి,కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, ఆమారి శ్రీనివాసులు, చింతం చలపతి, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

# సర్పంచ్ చెక్ పవర్ తాత్కాలిక రద్దు

**వింజమూరు, మే 5, ప్రభాతవార్త** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ విధుల దుర్వినియోగం అభియోగంపై విచారణ జరిపి తాత్కాలికంగా సర్పంచ్ చెక్ పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి రద్దు చేసినట్లు ఎంపీడీఓ కే.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. కాటేపల్లి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకున్న నేపథ్యంలో సదరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ అందజేసిన ఫిర్యాదు మేరకు కందుకూరు డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టి నివేదిక సమర్పించడంతో జిల్లా పంచాయతీ అధికారి కాటేపల్లి సర్పంచ్ విజయ లక్ష్మమ్మకు తాత్కాలికంగా చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మాలకొండ అన్నదానానికి రూ.3లక్షలు విరాళం



**వలేటివారిపాలెం మే 5 ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనర సింహస్వామివారికి హైదరాబాద్ రత్నా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత ముళ్లపాటి మాల్యాద్రి లక్ష్మీ మ్నరసింహం,వారి ధర్మపత్ని సరళలు రూ.3లక్షల విరాళం ప్రకటించారు.ఈ మొత్తంను సోమవారం ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా దేవాలయ బ్యాంకు ఖాతాకు జమచేసినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.వి.సాగర్‌బాబు తెలిపారు.ఈ నిధులతో 17వ తేదీ శనివారం మద్యాహ్నం కొండపైన అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఇందుకు ఆలయ కమీషనర్ సాగర్‌బాబుతోపాటు మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహంలు దాత లక్ష్మీనరసింహం దంపతులును అభినందించారు తెలిపారు.వారి దాతృత్వం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు.అదేవిధంగా శుక్రవారం రాత్రికి కొండ కింద పెంట్రాల గ్రామానికి చెందిన చంద్ర మల్లికార్జునరావు బ్రదర్స్,వారి తండ్రి చంద్ర కొండయ్య జ్ఞాపకార్ధం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దాత మల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు




మనుబోలు మే 5 ప్రభాతవార్త మనుబోలు లోని స్దానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రమాదసూచిక బోర్టును సోమవారం నాడు ఏర్పాటు చేశారు. రహదారి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనుబోలు ఎస్ఐ శివరాకేష్ ప్రమాదాలను నివారించేందుకు ఈ ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారుస

# ఘనంగా టిడిపి నాయకులు జన్మదిన వేడుకలు



**సంగం మే 5 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో టిడిపి యువనేత తాళ్లూరు కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు కేకు కట్ చేసి తినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తాను తెలుగుదేశం పార్టీలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తు గ్రామాభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పెంచలయ్య, గువ్వాడి చంద్రశేఖర్, ఫటాన్ ఫయాజ్, సయ్యద్ సనావుల్లా, పోతకమూరి నరసింహరావు, కరేటి ధనుంజయ్య, పాల్గోన్నారు.

# మా గ్రామ పొలాలో సాల్మానుపురం గ్రామానికి చెందిన స్మశానం ఏర్పాటు చేయకండి



**బుచ్చి మే 5 ప్రభాతవార్త** చెల్లాయపాళెం పంచాయితీ పొలిమేరలో పెనుబల్లి మజరా సాల్మానుపురం గ్రామస్తులు పొలము కొనుగోలు చేసి దానిలో శ్మశాన వాటికను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిసు_న్నారు. మా చెల్లాయపాళెం పొలిమేరలో స్మశాన వాటిక ఏర్పాటు చేయవద్దని సర్పంచ్ రజనీకాంత్,తమ్మరెడ్డి మల్లికార్జున తదితరులు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. పెద్దలు శాస్త్ర రిత్యా ఒక గ్రామం స్మశానం మరొక గ్రామంలో పెట్టడం సరికాదని చెప్పారని వారు తహసిల్దారుకి విన్నవించారు.

# మహిళ మెడలో బంగారు గొలుసు చోరి

మనుబోలు మే 5 ప్రభాతవార్త మనుబోలు లోని పిడూరు రోడ్ లో నివాసం ఉంటున్న చన్ను బాలకృష్ణారెడ్డి రమణమ్మ దంపతులు చిన్న బంకు పెట్టుకొని నివాసం ఉంటున్నారు. సోమవారం సాయింత్రం ఇద్దరు యువకులు మోటార్ సైకిల్‌పైన వచ్చి అంగట్లో ఏదో కావాలని అడగగా రమణమ్మ ఇచ్చే ప్రయత్నంలో ఉండగా ఆమె మెడలో బంగారు గొలుసు లాక్కోని పరారయ్యారు. గోలుసు సుమారు 4 తులాలు ఉండవచ్చునని బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్‌లకు పిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# నూతన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, మే 5 ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలపై దృష్టి సారించాలని ఉపాధ్యాయుడు పి. రంగారెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు పేపర్‌తో బొమ్మలు తయారు చేయడం, ఫొటో ఫ్రేమ్స్ చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గానూ ఇటువంటి పేపర్లతో బొమ్మలు చేసే కార్యక్రమాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. లైబ్రేరియన్ వై. సురేంద్రరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

# పాఠశాల తెరిచే నాటికి ప్రతి విద్యార్థికి పుస్తకాలు పంపిణీ



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జూన్ నెలలో పాఠశాల తెరిచే నాటికి ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ద్వారా వచ్చిన విద్యా పరమైన వాటిని అందించేలా ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలను సోమవారం ఆయన పరిశీలించారు. రానున్న మరో వారంలో ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులు రానున్నాయని, వాటిని స్కూల్ తెరిచే లోగా సంబంధిత పాఠశాలలకు పంపిణీ చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తం ఈ మండలానికి 23405 పుస్తకాలు రావాల్సి ఉండగా.. ఇప్పటివరకు 10941 పుస్తకాలు రావడం జరిగిందన్నారు. వీటిని క్లాసుల వారీగా ఒక ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేసి సకాలంలో వాటిని పాఠశాలకు పంపిణీ చేసేలా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రహీమ్, చెంచులక్ష్మమ్మ, సీఆర్పీలు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణ విషయంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా లబ్దిదారుల్లో అవగాహన కల్పించి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం గృహ నిర్మాణానికి సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా నిర్మాణ వ్యయాన్ని అదనంగా పెంచిన నేపథ్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి వారిలో ఈ విషయంపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ముఖ్యంగా వివిధ కాలనీల్లో నిర్మాణాల్లో ఉన్న గృహాల లబ్దిదారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకరించి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# సాంకేతికతతో నేరగాళ్ల ఆటకట్టు

## - డ్రోన్ నిఘా నీడలో కోవూరు సర్కిల్



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ పరిధిలోని రెండు మండలాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రోన్ల ద్వారా సాంకేతికతను ఉపయోగించుకుని నేరగాళ్ల ఆటలు కట్టించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డ్రోన్ నిఘా నీడలో కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రెండు మండలాల్లో ఎక్కడా కూడా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేకాట , మద్యం సేవించే వారిపై కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణే లక్ష్యంగా ఈ డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా పెట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా నేరాలు జరిగే ఆస్కారం ఉన్న ఖాళీ ప్రాంతాల్లో ముందుగా గుర్తించి అటువంటి ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేస్తున్న వారు పట్టుబడితే చట్టప్రకారం అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యువత సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఎస్సై రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులు క్లాసులు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, మే 5 ప్రభాతవార్త : కోవూరు మండలంలో ఇటీవల పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల , జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని, వీటిని వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఈవోవెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కోవూరులోని జెబీఆర్, పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలల్లో సోమవారం ఆయన విద్యార్థులతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ విద్యార్థులంతా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సక్రమంగా విని త్వరలో జరగనున్న సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రహీమ్, చెంచులక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఝాన్సీ రాణి, తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో 25% శాతం ఉచిత ప్రవేశాలు



**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త** విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12 1 సీ ప్రకారం ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు సోమవారం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతికి సంబంధించి 25 శాతం ఉచిత ప్రవేశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ ఉచిత ప్రవేశాలకు అర్హులు ఎవరంటే ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాధ పిల్లలు, హెచ్ఐవీ బాధిత పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీ బీసీ, ఓసీ పిల్లలు అర్హులని తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరిక ఆదాయం 120000, పట్టణ ప్రాంతాల్లో ఒక లక్ష 44 వేల రూపాయలు సంవత్సరిక ఆదాయం లోపల ఉండాలని తెలియజేశారు. ఏప్రిల్ 28 నుండి మే 15 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటర్నెట్ సెంటర్లలో, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపిక విధానం లాటరీ ద్వారా జరుగుతుందని తెలియజేశారు.

# అక్రమ జంతువధ శాలను తొలగించండి

## - కలెక్టర్‌కు ఇస్కాన్ ఇన్‌ఛార్జీ రాజశేఖర్ దాస్ వినతి

**నెల్లూరు కలెక్టరేట్, మే 5, ప్రభాతవార్త** అక్రమ జంతువధ శాలను ఇస్కాన్ ఇన్‌ఛార్జీ రాజశేఖర్ దాస్ పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామంలోని ఇస్కాన్ గ్రామీణ ఆశ్రమం ఎదురుగా పంచాయితీ రోడ్డు సర్వే నెం. 352 డొంక పొరంబోకుగా నమోదైన ప్రభుత్వ భూమిని సిసి రోడ్డు పై వరకు కొందరు వ్యక్తులు ఆక్రమించి, షెడ్డులు నిర్మించి అందులో జంతువులను వధించి, మాంసం విక్రయాలు జరుపుతున్నారని తెలిపారు. దీని వల్ల పరిసరాల్లో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, పూర్తి అనారోగ్య వాతావరణం నెలకొందని తెలిపారు. తమ మందిరం నిత్య సేవలకు వచ్చే భక్తులకు జంతువుల కేకలు వినలేక పూర్తిగా మనస్థాపం చెందుతున్నామన్నారు. ఈ విషయం పై పూర్వం మా మందిరంలో విచ్చేసే భక్తులు పిజిఆర్‌ఓస్ ద్వారా అర్జీని సమర్పించామని కానీ ఎటువంటి పరిష్కారం జరగలేదని వాపోయారు. దేవాలయ ప్రాంగణంలోని ఆక్రమాలు తొలగించి మందిర పరిసరాల్లో మాంసం విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## - జిల్లా యస్.పి. జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, మే 5, ప్రభాతవార్త :** బాధితుల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల తెగిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని జిల్లా ఎస్పీ జీ. కృష్ణ కాంత్ స్పష్టం చేశారు. స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధ్యతలతో స్వయాన మాట్లాడి ఫిర్యా దులు సేకరించారు. స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 101 ఫిర్యాదుల అందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇందుకూరు పేటకు చెందిన తన తండ్రిని 2020లో నెల్లూరు శ్రీనివాసులు, మరికొంతమంది చంపినట్లు, ఆ కేసు ప్రస్తుతం జిల్లా కోర్టు లో విచారణకు వచ్చినట్లు, అయితే ప్రస్తుతం ముద్దాయిలు, అతని కుటుంబ సభ్యులు కాంప్రమైజ్ చేసు కోవాలని బెదిరిస్తున్నట్లు, అంతేకాకుండా అక్రమంగా పొలం దగ్గర ఇబ్బంది పెడుతున్నట్లు, తమకు రక్షణ కల్పించి, వారి మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. నెల్లూరు టౌన్ పరిధికి చెందిన వ్యక్తి పరపతి ద్వారా బెంగళూరులోని ఓ సంస్థ అధికారులమని చెప్పి ఐజాక్ నిశాంత్ అనే వ్యక్తులు నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రజల నుండి 60 లక్షల రూపాయలు వసూలు చేసి, సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తామని నమ్మించి, ఇప్పుడు ఎటువంటి ప్రాజెక్ట్ ఏర్పాటు చేయకుండా మోసం చేసినట్లు, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, ఉమెన్ పిఎస్ డిఎస్పి కెసిహెచ్ రామారావు, ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు, ఎస్‌బి 2 సిఐ బి.శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాఖవరంలో పూర్వవిద్యార్దుల ఆత్మీయసమ్మేళనం




వలేటివారిపాలెం మే 5 ప్రభాతవార్త మండలంలోని శాఖవరం హై స్కూల్లో పలువురు పూర్వ విద్యార్దులు ఉపాధ్యాయులు ఆది వారం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైస్కూలు హెడ్మాష్టర్ చిన్నయ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.సుమారు 42ఏళ్ల కిందట అనగా 1982-87మద్య 6వతరగతి నుంచి 10వ తరగతి చదివిన పలువురు పూర్వ విద్యార్దులు మరియు ఉపాద్యా యులు ఒకరినొకరు పోన్ ద్వారా సమాచారం సేకరించుకొని శాఖవరంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.వీరిలో చాలామంది వివిధ పట్టణాల్లో వివిధవృత్తుల్లో,వివిద హోదాల్లో స్దిరపడ్డారు.వీరంతా చాలా కాలం తరువాత శాఖవరంలో కలిసి పాత మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుత పరస్పర యోగక్షేమాలు తెలుసుకున్నారు.అందుబాటులోలేని మిత్రుల కుటుంబసభ్యుల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.పలువురు ఉపాధ్యాయులను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి.జానకి రామయ్య,జి.వి రంగయ్య,ఎస్‌కె బేగం,ఎస్ నాగేంద్రరావు,ఎన్ శ్రీనివాసులు, టి.శ్రీనివాసులు, కె.శ్రీని వాసులు, కె.వెంకటేశ్వర్లు, వి.మల్లికార్జున, బ్రహ్మయ్య,ఎస్ పిరోజ్, జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయరహదారిపై 3 ప్రమాదాలు



**వలేటివారిపాలెం మే 5 ప్రభాతవార్త** మండలంలోని బడేవారిపాలెం- నూకవరంల మద్య జాతీయ రహదారిపై సోమవారం 3 రోడ్డుప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయితే అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.ఉదయం టమోటాల లోడుతో ప్రయాణిస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది.కాబిన్‌లో ఒక వ్యక్తి ఇరుక్కుపోయాడు.ఆ సమయంలో అటుగా వెళ్లున్న బడేవారిపాలెం వైసీపీ నేత చంద్రమౌళి,నూకవరం నివాసి సుధాకర్‌తోపాటు పరిసర గ్రామస్తులు సంఘటనాస్దలికి చేరి బాధితులుకు సహకరించారు .జేసీబీతో క్యాబిన్‌లో ఇరుకున్న వ్యక్తిని బయటికి తీశారు. అదేవిధంగా సాయంకాలం విజయవాడ నుంచి కడప వెళ్తుండగా బడేవారిపాలెం మూల మీద రైస్ మిల్ దగ్గర కారు బోల్తా అదుపు తప్పింది.అయితే అదష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.దీంతో నిర్వహకులు ఊపిరిపీల్చుకున్నారు.అదేవిధంగా పోలినేనిపాలెం సమీపంలో ఆదివారం సాయంకాలం కందుకూరు నుంచి లింగసముద్రం వెళ్తున్న బైక్ అదుపు తప్పింది.బైక్ పై ప్రయాణిస్తున్న బలిజపాలెం నివాసి జనార్దన్ (30)కి తీవ్రగాయాలై నాయి.వైద్యచికిత్స నిమిత్తం ఒంగోలు సంఘమిత్రహాస్పటల్‌లో చేర్చారు.

# చిరువ్యాపారుల అభ్యున్నతే తన ధ్యేయం: ఎమ్మెల్యే



**కావలి, మే5 ప్రభాతవార్త** చిరువ్యాపారుల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకుని ఉదయగిరి రోడ్డులో 360 షాపుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణ వెంగళరావునగర్ ఉదయగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేస్తున్న షాపులను ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపల్ అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిరువ్యాపారులు కొత్త అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. ఉదయగిరి రోడ్డులో 360 షాపుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. దీనివలన మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరుగుతాయన్నారు. కావలి మున్సిపాలిటి తరఫున మరికొన్ని ప్రాంతాలలో కూడా షాపులు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ షాపులు అద్దెకు ఇవ్వడం ద్వారా చిరువ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు. కావలి పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో ఇండస్ట్రియల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న 5 సంవత్సరాలలో కావలి 2 రెట్లు పెరుగుతుందన్నారు. చిరువ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఒక్కొక్క షాపుకు 5వేల రూపాయలు అద్దె తీసుకోవడం జరుగుతుందన్నారు. జనతాపేట, ఎమ్మార్వో ఆఫీసు, ఆర్డీఓ ఆఫీసు వద్ద షాపులు నిర్మించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. కావలిలో పార్కింగ్ స్థలాలు లేనికారణంగా ప్రజలు నెల్లూరుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సాయిరాం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట ప్రభుత్వ ధ్యేయం



**కండలేరుడ్యాం(రాపూరు), మే5ప్రభాతవార్త** రాష్టంలోని రైతుల సంక్షేమానికి రాష్ట ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని కండలేరు డ్యాం హెడ్ రెగ్యులేటర్ వద్ద వున్న పవర్ ప్లాంట్ ద్వారా చెన్నై తాగునీటి అవసరాలు, నెల్లూరు,తిరుపతి జిల్లాలోని రైతులకు రెండవ పంటకు సాగునీరు అందించే నిమిత్తం ఆయన కండలేరు నీటిని విడుదల చేశారు. ముందుగా పవర్ ప్లాంట్ వద్ద గంగ జలాలకు పూజలు నిర్వహించారు. అనంతరం పవర్ ప్లాంట్ నుండి సత్యసాయిగంగ కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ రెండవ పంటకు నీరు ఇచ్చిన సందర్భం లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో రెండవ పంటకు రైతులకు సాగునీరు అందించి రైతాంగానికి మేలు చేకూర్చలన్న ఆలోచనలతో ఈ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో వున్న ఒప్పందం మేరకు తమిళనాడుకు తాగునీటి అవసరాల కోసం 5 టీయంసీల నీటిని ఇవ్వాల్సి వుందన్నారు. వారి కోరకు మేరకు వారికి కూడా ఇప్పుడు నీటి విడుదల చేసినట్లు తెలిపారు. ముందుగా 500 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నామని, దీనిని పెంచుకుంటూ పోతామన్నారు. రాపూరు మండలంలోని రాపూరు చెరువును 1.8 టీయంసీల నీటి నిల్వ ట్యాంకుగా మార్చేందుకు రూ.574 కోట్లతో ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతున్నట్లు చెప్పారు. తద్వారా మండలంలో మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. ఈ ప్రతిపాదనలోనే పోకూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కూడా వుందన్నారు. రైతులు కూడా నీటిని వృధాగా పోనివ్వకుండా పోదుపుగా వాడుకోవాలని కోరారు. ఈయన వెంట వెంకటగిరి నియోకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు, రాపూరు,డక్కిలి మండలాల టిడిపి కన్వినర్‌లు దందోలు వెంకటేశ్వర రెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి,రాష్ట ఎస్‌సీ సెల్ నాయకుడు పచ్చిగళ్ళ రత్నం,నాయకులు ప్రసాద్ నాయుడు, నరేష్, తిరుపతి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు ముక్తియార్, రాపూరు మండల ఉపాధ్యక్షుడు అహమద్, సికిందర్, రంగినేని రాజా, అందెన మాధవ రెడ్డి, ఖాజా, దువ్వూరు శ్రీధర్ రెడ్డి, తెలుగుగంగ ఎస్ఇ ఎన్.రాధకృష్ణా రెడ్డి,ఇఇలు పి. విజయ కుమార్ రెడ్డి,పి. రాధాకృష్ణ మూర్తి, జి.రామచంద్ర మూర్తి, డిఇఇ యం.రేవతి, ఎఇ తిరుమలయ్య, ఎఇఇ కె.అనీల్ బాబు,జనసేన నాయకులు జళ్ళెల రాజేష్, కోండాపురం కస్తూరి, బిజెపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు.

## మధు వృద్ధాశ్రమాన్ని సందర్శించిన స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు



**కావలిరూరల్, మే 5 ప్రభాతవార్త** కావలిపట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్ బాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సోమవారం ఆపద్బాంధవ సేవాట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దామా మధుసూధన్‌రావు ఏలూరుపాడులో ప్రారంభించిన మధు వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. అక్కడ ఉంటున్నవారినితో ముచ్చటించి వారికి అందుతున్న సౌక ర్యాలను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. దామా మధుసూధన్‌రావు ఆపద్బాంధవ సేవాట్రస్ట్ ప్రారంభించి ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వారికి కేర్‌టేకర్‌గా విజయలక్ష్మిని నియమించి వారి ఆలనాపాలనా చూస్తున్నారన్నారు. దామా మధుసూధన్‌రావు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు, వృద్ధాప్యంలో ఇంటివద్ద సరైన సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నవారికి సేవలను అందించాలనే ధృక్పథంతో ఈ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలియచేశారు. వృద్ధాశ్రమాన్ని సందర్శించి సూచనలు, సలహాలు అందచేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఎంవి.ప్రసాదరావు, రాయపాటి దిలీప్‌కుమార్, గంగపట్నం సురేంద్ర, సయ్యద్ ఘనిబాష, షేక్.జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



**చేజర్ల మే 5 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని వెలుగు కార్యాలయంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని సోమవారం మండల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంబించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి మహిళలు హాజరై శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావి లక్ష్మీనంసారెడ్డి, తహసిల్దారు బి.మురళీ, ఎంపిడిఒ విజయలలితా, ఏపిఎం శ్రీలత, మండల అధికారులు, పొదుపు గ్రూపు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి అండగా నిలిచిన సంయుక్త సేవాసంస్థ



**కావలిరూరల్, మే 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని సంకులవారితోటకు చెం దిన సాయిప్రియ కావలిలోని ఓ కళా శాలలో ఎంసిఎ చదువుతూ కళాశాలలో కట్టవలసిన లక్షరూపాయల ఫీజును చెల్లించలేక ఒరిజినల్ సర్టిఫికెట్లు కాలేజీ లోనే ఉండిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో సంయుక్త సేవాసంస్థ దాతల సహకారంతో ఆమె కట్టవలసిన ఫీజులను కట్టి సర్టిఫికెట్లను తీసుకువచ్చి సోమవారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సబ్‌ఇన్స్‌పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పిఐ జాఫర్‌ఖాన్, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవియన్ ప్రసాదరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాష, నాట్యగురువు గంగపట్నం లిఖిత, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రల సమక్షంలో సాయిప్రియకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒట్టూరు శ్రీనివాసులు మాట్లాడారు. సాయిప్రియ గురించి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెలియచేసిన వెంటనే స్పందించి సహాయం అందచేసిన దాతలకు ధన్యవాదాలు తెలియచేశారు. సాయిప్రియ మాట్లాడారు. తన పరిస్థితిని తెలుసుకున్న సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు, దాతల సహకారంతో సర్టిఫికెట్స్‌ను ఇప్పించినందుకు సంతోషంగా ఉందని తెలియచేశారు. సహాయం అందచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## సావిత్రిభాయి పూలే సాయంకాలం బడి



**చేజర్ల మే 5 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలో భారతీయ మహాసేన ఆద్వర్యంలో సోమవారం సావిత్రి భాయి పూలే సాయం కాలం బడి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమం చలనం సంస్థ అధినేత బహుజనవాది రిటైడ్ టీచర్ చింతల జాషువా అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వేసవిలో పిల్లల్ని బయట తిరగనివ్వకుండా ఒకటో తరగతి నుండి 9 వ తరగతి వరకు పిల్లలందర్ని ఒకచో టకు చేర్చి వారందరికి ఉచితంగా చదువు నేర్పించడం ముఖ్య ఉద్దేశం అలాగే ఆటలు ,పాటలు,డ్రాయింగ్ నేర్పించి జూన్ నెలలో పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించనున్నారు. హాజరైనటువంటి పిల్లలకు ప్రతి రోజు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జువ్వగుంట బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోటారుబైక్‌ను కారు ఢీకొని వ్యక్తి మృతి



**కావలిరూరల్, మే 5 ప్రభాతవార్త** కావలి ముసునూరు జాతీయ రహదారిపై బ్లూమూన్ డాబా వద్ద సోమవారం మోటారుబైక్‌ను కారు ఢీకొని వినుకొండ శ్రీనివాసులు (50) మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన వినుకొండ శ్రీనివాసులు, వింత శివకుమార్‌రెడ్డిలు కలిసి మోటారుబైక్‌పై గౌరవరం నుండి కావలికి వస్తుండగా మార్గంమద్యలో కావలి ముసునూరు జాతీయరహదారివద్దగల బ్లూమూన్ డాబా దగ్గర నెల్లూరు వైపునుంచి ఒంగోలు వైపుకు వెళుతున్న కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు వెళుతున్న మోటారుబైక్‌ను ఢీకొనగా ఈ ప్రమాదంలో వినుకొండ శ్రీనివాసులుకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందని తెలియచేశారు. వింత శివకుమార్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారన్నారు. మృతిచెందిన వినుకొండ శ్రీనివాసులుకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం గురించి చినిపోయిన వినుకొండ శ్రీనివాసులు భార్య సుగుణ కావలిరూరల్ పోలీసుస్టేషన్‌నందు రిపోర్టు ఇవ్వగా ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

**కావలిరూరల్, మే 5 ప్రభాతవార్త** కావలి ముసునూరు రామ్‌నగర్‌కు చెందిన పొందూరు విష్ణువర్ధన్‌రావు(42) తన ఇంటిలో ఉరివేసుకుని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి ముసునూరు రామ్‌నగర్‌కు చెందిన పొందూరు విజయమ్మ కుమారుడు అవివాహితుడైన విష్ణువర్ధన్‌రావు కారు డ్రైవర్‌గా, హాల్టింగ్ డ్రైవర్‌గా పనిచేసేవాడని తెలియచేశారు. విష్ణువర్ధన్‌రావు తల్లి విజయమ్మ రెండు నెలల క్రిందట కంటి ఆపరేషన్ చేయించుకుని రెండురోజుల క్రితం జలదంకి మండలం కర్కోలువారిపాలెం గ్రామంలో ఉన్న తన కుమార్తె శ్రీదేవి ఇంటికి వెళ్లడం జరిగిందని తెలియచేశారు. ఈ నెల 4వ తేదీన రాత్రి విజయమ్మకు కుమారుడైన విష్ణువర్ధన్‌రావు ఫోన్‌చేసి ఇంట్లోనే పడుకుని ఉన్నానని తెలియచేయడం జరిగిందన్నారు. తిరిగి 5వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల సమయంలో విజయమ్మ కుమారుడైన విష్ణువర్ధన్‌కు ఫోన్‌చేయగా ఫోన్ తీయనందున అనుమానం వచ్చి ముసునూరులోని ఇంటికి వచ్చి తలుపుతట్టగా ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో కిటికీలోనుంచి చూడగా విష్ణువర్ధన్‌రావు ఉరివేసుకుని వేలాడుతుండగా చుట్టుపక్కలవారిని పిలిచి ఇంటి తలుపులు పగులగొట్టి వేలాడుతున్న విష్ణువర్ధన్‌రావును కిందికి దించి చూడగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. విష్ణువర్ధన్‌రావు ఈ మధ్యకాలంలో గ్యాస్ట్రిక్ సమస్యవల్ల ఇబ్బందులుపడుతూ పెళ్లికాలేదని మనస్తాపంతో ఉండి చనిపోవాలనే ఉద్దేశంతో ఉరివేసుకుని చనిపోయి ఉండవచ్చునని తల్లి విజయమ్మ కావలి రూరల్ పోలీసుస్టేషన్‌లో రిపోర్టు ఇవ్వగా కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేరుకుపోయిన చెత్త.. పట్టించుకోని అధికారులు



**దగదర్తి, మే 5, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతమైన సున్నబట్టి నేషనల్ హైవే పక్కన గ్రామ సమీపంలో చెత్త పేరుకుపోయి తీయకపోవడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయని ఆరోపిస్తున్నారు. డెంగ్యూ జ్వరాలు, డయేరియా భారిన పడుతున్నామని స్థానిక ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. సచివాలయ సిబ్బంది గమనించి శుభ్రం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## నెల్లూరు నగరంలో వైస్సార్సీపీ సేవా కార్యక్రమాలు



**నెల్లూరు రూరల్, మే 5, ప్రభాతవార్త** నెల్లూరు విఆర్సి సెంటర్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ప్రజలకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలకు సేవలు అందించాలనే దృక్పథంతో నెల్లూరు నగర నియోజకవర్గంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, చలివేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మరో రెండు రోజుల్లో మరి కొన్ని చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటూకూరు, నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కామాక్షి దేవి, జయలక్ష్మి, నీలి రాఘవరావు, నేతాజీ వేదవతి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పెర్నేటి కోటేశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్వర్, యస్దాని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మహేష్ యాదవ్, మాబాషా, పెంచలయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ప్రధాని నరేంద్ర మోడీ వైఫల్యం

**- పెహల్ గామ్ ఘటనలో కేంద్ర ఇంటెలిజెన్స్ వైఫల్యం**

**- డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి ధ్వజం**



**నెల్లూరు రూరల్, మే 5, ప్రభాతవార్త** ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు మూడుసార్లు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరి దేవకుమార్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వ రాజకీయాలను మోడీ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అమరావతికి ప్రధాని వచ్చిన లక్ష్యం నెరవేరుతుందన్న నమ్మకం తమకు లేదన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట.. ఎన్నికల తరువాత ఒక మాట ప్రధాని నైజం అన్నారు. కులగణన అంశాన్ని మొట్టమొదట పార్లమెంటులో లేవనెత్తింది కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ దేశం అభివృద్ధి సాధ్యమన్నారు. పెహల్ గామ్ ఘటనలో 26 మంది చనిపోయారని ఈ ఘటనకు పాల్పడ్డ తీవ్రవాదులను నేటికీ పట్టుకోలేదని విమర్శించారు. ఇది ముమ్మాటికీ కేంద్ర ఇంటలిజెన్స్ వైఫల్యమని దేవకుమార్ రెడ్డి విమర్శించారు. రానున్న కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయని వీటిలో లబ్ధి పొందేందుకే పాకిస్తాన్తో యుద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోడీ చేసింది ఏమీ లేదని చెంబుడు నీళ్ళు, మట్టి చెక్కెట్‌తో సరి పెడుతున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొని వస్తానని ప్రతి ఒక్కరి అకౌంట్లో కోట్ల రూపాయలు వేస్తానని చెప్పిన ప్రధాన నరేంద్ర మోడీ నేడు మాట తప్పారన్నారు. వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొని బ్యాంకులకు కట్టకుండా అనేకమంది పరారయ్యారని వారిని అరెస్టు చేయడంలో మోడీ వైఫల్యం చెందారన్నారు. యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కనీసం నెరవేర్చలేదన్నారు. ఈనెల 13న పిసిసి అధ్యక్షురాలు షర్మిల నెల్లూరు జిల్లా పర్యటనకు ఇచ్చేస్తున్నారని దానికి సంబంధించి పూర్తి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉడతా వెంకట్రావు, శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాల సుధాకర్, మోహన్ రావు, ఎస్ కె ఫయాజ్, డిసిసి జిల్లా కార్యదర్శి ఫజల్లు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి అయ్యా



**నెల్లూరు కలెక్టరేట్, మే 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాపూరు మండలం రాపూరు గ్రామం మద్దెలమడుగు సెంటరు ఇందిరా కాలనీకి చెందిన వృద్ధురాలు మాతంగి పెంచలమ్మ న్యాయం చేయాలని కోరారు. ఆమె మాట్లాడుతూ మద్దెలమడుగు సెంటర్‌లోని సర్వేనెంబర్ 1080లో 65 సెంట్లును నా భర్త అయిన మాతంగి రాఘయ్యకు 1979లో పట్టా మంజూరు చేశారు. 2012లో నా భర్త రాఘయ్య మరణించిన తర్వాత నేను ఆ భూమిలో మామిడి చెట్లు చిరుపంటలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాను. రాపూరు గ్రామం అరుంధతి వాడకు చెందిన బొజ్జా ఈశ్వరయ్య భార్య సన్యాసమ్మ వారి కుమార్తె అయిన బొజ్జ రాజేశ్వరి మద్దెలమడుగు సచివాలయం వీఆర్వోగా పని చేస్తున్న ఆమె ప్రోత్సాహకంతో ఎవరు లేని రాత్రి సమయంలో అక్రమంగా ప్రవేశించి మామిడి చెట్లను నరికివేసి నాపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఈ విషయంపై రాపూరుమండల రెవెన్యూ అధికారులకు పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు కావున విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని జిల్లా అధికారులు నాకు రక్షణ కల్పించి న్యాయం చేయగలరని కోరుతున్నాను.

## సమ్మెను పక్కదారి పట్టించేందు ప్రయత్నాలు

**- మీడియాతో ఏపీఎంసీఏ ప్రతినిధులు**



**నెల్లూరు కలెక్టరేట్, మే 5, ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టిన తమకు ఫీల్డ్ స్టాఫ్‌కు మధ్య చిచ్చు పెట్టాలని, సమ్మెను పక్కదారి పట్టిం చాలని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోందని ఆంధ్ర ప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎంసీఏ) జిల్లా శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీఎంసీఏ జిల్లా శాఖ ప్రతినిధులైన ఎన్.నిరంజన్, బి.సందీప్ కుమార్, ఎస్ వినోద్ కుమార్ నాయక్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, పదోన్నతులు కల్పించాలని టెక్నికల్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తాము రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టామన్నారు. కొంతమంది అనామకులు సోషల్ మీడియా వేదికగా జిమెయిల్ అకౌంట్ యూట్యూబ్ ఓపెన్ చేసి ఆ అకౌంట్ నుండి కించపరిచే ధోరణిలో వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారన్నారు. డాక్టర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలను తదితరులను కించపరిచేలా చేస్తున్న ఈ వ్యాఖ్యలపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు తమకు మద్దతు ఇస్తున్న ఉద్యోగ సంఘాల వారిని క్షమాపణ కోరుతున్నామన్న ఏపీఎంసీఏ జిల్లా శాఖ ప్రతినిధులు తమకు సంబంధం లేకుండా జరుగుతున్న ఈ ప్రక్రియ గురించి పెద్ద మనసుతో ఆలోచించాలన్నారు.

## ఆంగ్లభాషపై నైపుణ్యం తప్పనిసరి



**వింజమూరు, మే 5, ప్రభాత వార్త** ప్రస్తుతం విద్యార్థులకు ఆం గ్లభాషపై పట్టు అవసరం అని గ్రంథాలయ అధికారి జ్యోతి కొం డయ్య తెలిపారు. గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం ఏడో రోజు స్పోకెన్ ఇంగ్లీష్ అనే కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాష అంటే పిల్లలు భయపడతారని అన్ని భాషల కంటే త్వరగా ఆంగ్ల భాష నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం స్పోకెన్ ఇంగ్లీష్ అంశంపై శిక్షణా అంశాలు కూడా ఉన్నాయన్నారు. వాటిని తూచా తప్పకుండా అనుసరించినట్లయితే ఆంగ్ల భాషను సులభంగా నేర్చుకునే వీలుంటుందన్నారు. అలాగే ఆంగ్లం వ్యాకరణాంశాలను నేర్చుకోవాలని భవిష్యత్తులో ఉపాధి పొందేందుకు ఆంగ్ల భాష ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. దేశ విదేశాలలో ఆంగ్ల భాష, హిందీ భాషలో నేర్చుకున్నట్లయతే ఎక్కడైనా ఉపాధిని పొందవచ్చు అన్నారు. కాబట్టి విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని తెలిపారు. భాష నైపుణ్యాలను ఇప్పటి నుండే అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## సోమశిల నీటిమట్టం

**అనంతసాగరం, మే 5, ప్రభాతవార్త** : సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరదప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 50.754టిఎంసిల నీరు నిల్వఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎంసికి 30, పెన్నా డెల్టాకు 1030, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.445 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## రాజకీయ ఆదర్శప్రాయుడు కలికి యానాదిరెడ్డి :ఎమ్మెల్యే

**డాక్యుమెంటు పోయినది**

ఆవుల అరుణ భర్త ఆవుల దిలీప్‌కు సంబంధించిన కావలి, వెంగాయగారిపాళెం వద్ద ఉన్న స్థలం సర్వే నెంబరు 469/2, డాక్యుమెంట్ నెం.3572/2008, ప్లాట్ నెంబరు 81, 288 చదరపు గజాల స్థలం. ఒరిజినల్ డాక్యుమెంటు కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామము నుండి కావలికి బైక్‌పై వెళుతుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

సెల్: 9573785041

**కావలి, మే5 ప్రభాతవార్త** రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు కావలి కలికితురాయి కలికి యానాదిరెడ్డి అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని కలికి కాంశ్య విగ్రహానికి ఎమ్మెల్యే దగుమాటి



కూటమి నేతలతో పూలమాలలువేసి నివాళులర్పించారు. కలికి యానాదిరెడ్డి అత్యధికసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా చేసి రాజకీయనాయకులకు ఆదర్శప్రాయుడుగా నిలిచారన్నారు. కలికి చేసిన సేవలను కొనియాడారు. కావలి నుండి మొట్టమొదటిగా మంత్రి అయిన వ్యక్తి యానాదిరెడ్డి అన్నారు. నిరాడంబర జీవితాన్ని కొనసాగిస్తూ, కల్మషంలేని వ్యక్తిగా అవినీతిరహితపాలన అందించిన ఘనత కలికికే దక్కిందన్నారు. దివంగత గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాదిరెడ్డిలు కావలి రాజకీయాల్లో ధృవతారలుగా వెలుగొందారన్నారు. రాజకీయాల టైంలోనే రాజకీయాలు చేస్తూ మిగతాఅప్పుడు వ్యక్తిగత కక్షలకు ప్రాధాన్యతలు ఇవ్వకుండా కావలి అభివృద్ధివైపే కొనసాగిన మహోన్నత వ్యక్తులు గొట్టిపాటి, కలికి అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని వాళ్లయొక్క ఆలోచనలు మనందరం కూడా అర్థం చేసుకోవాలన్నారు. స్నేహపూర్వకమైన వాతావరణం, ప్రజలకు దగ్గరగా ఉండడం, అవినీతిరహితమైన పాలన అందించడం వారి గొప్పతనానికి నిదర్శనమన్నారు. వారిద్దరి బాటలో పయనిస్తామన్నారు. కావలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు తీసుకురావడంలో, ఉదయగిరి బ్రిడ్జిని ఏర్పాటు చేయడంలో తదితర వ్యవహారాల్లో యానాదిరెడ్డి తనకంటూ ఒకచెరగని ముద్రనువేసుకున్నారన్నారు. టిడిపి కావలి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ చాణక్యుడు కలికి యానాదిరెడ్డి

**19వ వర్ధంతి సభలో నేతలు**



**కావలి, మే 5 ప్రభాతవార్త** కావలి కలికితురాయి, రాజకీ య చాణక్యుడు దివంగతనేత కలికి యానాదిరెడ్డి అని పలు వురు కొనియాడారు. వైసిపికావలి పట్టణ అద్యక్షుడు కేతి రెడ్డి శివ కుమార్‌రెడ్డి, కలికి అభిమానుల ఆధ్వర్యంలో కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని కలికి కాంశ్య విగ్రహంవద్ద సోమవారం 19వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కలికి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనేకసార్లు ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయిన ఘనత కలికి యానాదిరెడ్డికి దక్కిందని నేతలు కొనియాడారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణంలో అన్నదానం జరిగింది. వైసిపి కావలి పట్టణ,రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం సంకల్పం మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త** పేద మహిళలకు చేయూ తనిచ్చే పారిశ్రామికవేత్తలు గా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభిం చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో 12.5 లక్షల వ్యయంతో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను మెప్మా ఎండీ తేజ్ భరత్‌తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. క్యాంటీన్ నిర్వహణపై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి క్యాంటీన్ ప్రారంభించడం చాలా తృప్తిగా ఉందన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు. స్మార్ట్ స్ట్రీట్ ఫోగ్రాంలో భాగంగా రాష్ట్రంలోనే తొలి తృప్తి క్యాంటీన్ నెల్లూరులో ప్రారంభించామని, సారా ప్రాజెక్టు టైఅప్‌తో నలుగురు మెప్మా మహిళలతో క్యాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది మెప్మా మహిళలతో 700 క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30 వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు. ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రభుత్వం తరుపున వారికి చేయూతనిచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా ఎదగటమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం క్యాంటీన్‌లో తొలి బోణి చేశారు. కాఫీ, టీ అమ్మిమహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించారు. అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కా ర్యక్ర మంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ నందన్, మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, తాజా మాజీ కార్పొరేటర్లు, మెప్మా మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పాత పద్ధతి అమలు చేయాలి : ఏపీటీఎఫ్



**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు సోమవారం ఉదయగిరి తహశీల్దార్ ఎం. సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతి ప్రాధమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని అన్ని ప్రాధహిక పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్ధుల నిష్పత్తి ఒకేలా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ ఉద్యమిస్తోందని ఆ శాఖ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షులు పి.తిరుపతిరెడ్డి ప్రకటించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన దశల వారీగాఉద్యమంలో భాగంగా సోమవారం పాత తాలూకా కేంద్రమైన ఉదయగిరిలో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అసంబద్ధ విధానాలు వెంటనే సరిచేయాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించి ఐఆర్ 30 శాతం ప్రకటించాలని నినాదాలిచ్చారు. అనంతరం ఉదయగిరి తహశీల్దార్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ నాయకులు డి.మాల్యాద్రి, ఎండీ ఖాజా, ఎస్.ఓబులేషు, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, సీతారాంపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షబ్బీర్, నాగేశ్వరరావు, రమేష్, మాధవరావు, మాల్యాద్రి, బాలకృష్ణ, రామసుధాకర్, సురేష్‌బాబులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు



**కావలి, మే 5 ప్రభాతవార్త** షటిల్ టోర్నమెంట్ విజేతలకు కావలి సెల్ఫీపాయింట్ వద్ద కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చేతులమీదుగా బహుమతులు అందచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు దేవరకొండ శ్రీను ఆధ్వర్యంలో ఏప్రిల్ 20వ తేది షటిల్ టోర్న మెంట్‌లు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందచేశారు. విజేతలైన ప్రతి ఒక్కరిని అభినందించి సెల్ఫీపాయింట్ వద్ద విజేతలతో ఫోటో దిగారు. కమిటి సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

## నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలను అందించండి డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు కార్పొరేషన్,మే 5 ప్రభా తవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మం దిరంలో సోమవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 08612356777 08612316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధి కారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడ తామని తెలిపారు. విభాగాల వారీగా అడ్మినిస్ట్రేషన్-4,ఇంజనీరింగ్-8, హౌసింగ్-22, రెవెన్యూ-4, పబ్లిక్ హెల్త్-2, టౌన్ ప్లానింగ్-13, పెన్షన్ -1, మొత్తం 54 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ పద్మజ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ శేషగిరి రావు, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధి కారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం మేరకు బదిలీలు

**నెల్లూరు కార్పొరేషన్,మే 5 ప్రభాతవార్త**: నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పనిచేయుచున్న అధికారులు , ఉద్యోగులను పరిపాలన సౌలభ్యం మేరకు ఈ నెల 3వ తేదీన కమిషనర్ వై. ఓ నందన్ జారీచేసిన ఉత్తర్వులు బయటకు వచ్చాయి. అందులోనూ ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ గా వి. పద్మావతి ని , సచివాలయం సెక్షన్ కు సూపరింటెండెంట్గా నరేంద్ర కుమార్ను , ఇంజనీరింగ్ విభాగం ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా సీనియర్ సహాయకులుగా ఉన్న శేఖర్బాబును , జూనియర్ అసిస్టెంట్ లు గా ఉన్న కొండమ్మను వార్డ్ సచివాలయంకు , కమిషనర్ సి. సి. గా ఉన్న ప్రవీణ్ కుమార్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ కి బదిలీలు చేశారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా బాల సుధాకర్

**నెల్లూరు రూరల్, మే 5, ప్రభాతవార్త**



నేదురుమల్లి జనార్ధన్రెడ్డికి అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త కరుదుగట్టిన కాంగ్రెస్ వాదిగా ప్రతి పోరాటంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన బాలసుధాకర్కి కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్య క్షుడిగా ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవ కుమార్ రెడ్డి లిఖితపూర్వకంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన ఉపాధ్యక్ష ఉత్తర్వులు జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా బాల సుధాకర్కు అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంట్

**నెల్లూరు రూరల్, మే 5, ప్రభాతవార్త**



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా అందించే విద్యుత్ సరఫరా లైను ప్రారంభించిన ఎలక్ట్రికల్ యస్.ఇ. విజయన్, రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆర్డియస్యస్ స్కీమ్లో మిగతా 18 గ్రామలలో 24 కోట్ల రూపాయల వ్యయంతో ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా ప్రతి ఇంటికి అందించే విద్యుత్ సరఫరా లైను పనులు శరవేగంగా సాగుతున్నాయిఅని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామలలో ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా ప్రతి ఇంటికి విద్యుత్ అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవరపాలెం గ్రామంలో ఇప్పటికే దాదాపు రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది. రాబోవు రోజుల్లో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, ఇందుకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్కి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, దేవరపాలెం ఉప సర్పంచ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టిడిపి నాయకులు కుర్రా పద్మాకర్ రెడ్డి, తాడిపర్తి ఏడుకొండలు నాపా వెంకటేశ్వర్లు, తాడిపర్తి వెంకటేష్, బట్టా సంజీవయ్య, గుంజి అంకులు, పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రశంసలు

**మర్రిపాడు,మే5,ప్రభాతవార్త:**



మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నతపాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు శివశం కరయ్య దారపు చిత్రకళను ఉమ్మడి తెలుగు రాష్ట్ర కార్మిక శాఖ మాజీమంత్రి ప్రముఖ సినీ నటులు బాబు మోహన్ నెల్లూరు నం దలి ఒక వసతిభవనాన్ని తిల కించి అభినందనలు తెలిపారు. తాను గతంలో ఎన్నడూ ఇలాంటి దారపు చిత్రకళను చూడలేదని ఇందులో దాము ఎక్కడ ప్రారంభించారో అక్కడే అంతమయ్యే విధంగా చేయడం అద్భుతంగా ఉందని ప్రశంసించారు.శివశంకరయ్య బాబు మోహన్, వారి కుమారుడు దివంగత పవన్కుమార్ దారపు చిత్రాలను ఎంతో చక్కగా తయారుచేసి వారికి అందించారు. ఈకార్యక్రమంలో పవన్కుమార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన అల్లారెడ్డి

**ఆత్మకూరు,మే5,ప్రభాతవార్త:**



నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమో హన రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అల్లారెడ్డి ఆనంద్రెడ్డి సోమవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాజీ ఎంపి మేకపాటిని రాష్ట్రస్థాయి పదవి లభించడంతో ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలు, పూలమాలలతో సత్కరించి పూలబొకేను అందజేశారు.ఈసందర్భంగా అల్లారెడ్డి ఆనంద్రెడ్డి మాట్లాడుతూ తనకు వైసిపి లో మున్సిపల్ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వైసిపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపిలో రాష్ట్రస్థాయి పదవి లభించడం పట్ల అల్లారెడ్డి ఆనంద్రెడ్డిని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్రెడ్డి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్రెడ్డి, నోటి వినయ్కుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలి



**కోవూరు, మే 5 ప్రభాతవార్త** : కోవూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ఇటీవల వెలువడిన ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించడం విధితమే.. ఈ మేరకు 592 మార్కులు సాధించిన ఎం. దివ్య తేజ, 582 మార్కులు సాధించిన శ్రీహర శృతిలు సోమవారం జిల్లా ఎస్పీని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయన వారిరువురిని ప్రత్యేకంగా అభినందించి ఇదే స్ఫూర్తిని నిరవతరం కొనసాగించేలా విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత 25 సంవత్సరాలకు పైగా ఈ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్, డైరెక్టర్ వై. అనితలను ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ఎస్పీని వీరిరువురు పూలమొక్కతో ప్రత్యేకంగా అభినందించారు.

## ఎవ్వరూ నష్టపోకుండా పగడ్బందీగా సర్వే : నుడా చైర్మన్

-జిల్లా పరిధిలోని అన్ని లేఔట్లలో భౌతిక సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడి

-17 ప్రత్యేక బృందాలతో సర్వే చేస్తున్నట్లు తెలిపిన కోటంరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్,మే 5 ప్రభాతవార్త:** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న లేఔట్లలో పట్టణ ప్రణాళిక అధికారులు ద్వారా సర్వే నిర్వహించనునట్లు చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.సోమవారం నుడా కార్యాలయంలో అధికారులతో అయన సర్వే మీద ప్రత్యేకంగా చర్చించారు. నుడా పరిధిలోని అన్ని లేఔట్లను భౌతికంగా సర్వే చేపట్టి వాటిని ప్రయోగాత్మకంగా అధ్యయనం నిర్వహించి.గ్రామ నగర, స్థాయిలో లేవుట్ల నిబంధనల యొక్క అమలును పరిశీలించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టుగా మంత్రి నారాయణ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సర్వే వల్ల అనధికార లేఔట్స్ కి ఎలాంటి ఇబ్బందులు ఉండవని లేవుట్ యజమానులు, ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు పడకుండా , ఎవరికి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు మాత్రమే సాంకేతికత ఆధారంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ప్రణాళిక విధానపరమైన నిర్ణయాలు కోసం మాత్రమే అధికారులు నిర్వహిస్తున్నారని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనధికార లేఔట్స్ కి ఈ సర్వే కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలో చేస్తున్న ఈ సర్వే ఆధారంగా వచ్చిన ఫలితాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు మంత్రి నారాయణ ఈ కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టారని వెల్లడించారు. జేడీ మహాలక్ష్మి దొర, ఆర్డి సంజీవ్, సీపీఓ హిమబిందు, సెక్రటరీ పెంచల్ రెడ్డి తదితరులు ఉన్నారు

## అమృతపథకం శిలాఫలకం ధ్వంసంపై మిగిలినవారికోసం గాలిస్తున్న పోలీసులు



**కావలి, మే5 ప్రభాతవార్త** కావలి అమృత పథకం పైలాన్ ధ్వంసం చేసిన కేసులో మిగి లిన వారికోసం కావలి పోలీసులు గాలి స్తున్నారన్న ప్రచారం జోరుగాసాగుతుంది. వైసిపి పాలనలో ఈ పథకం ధ్వంసం చేసి శిథిలాలు చెరువులో వేయ డం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఆదివారం నలుగురు విలేకరులను అరెస్ట్చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారు. ఈ ధ్వంసం కేసులో ప్రస్తుతం 12 మందిపై కేసు నమోదుచేశారు. వారిలో కొర్ర శ్రీనివాసులు, బెహరా వెంకటలక్ష్మీనారాయణ, కేదారి కొండయ్య, వాణింబాడి ప్రసాద్లను ముందుగా అరెస్ట్చేశారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్రెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మన్నెమాల సుకుమార్రెడ్డి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వర్రెడ్డి, చెన్ను ప్రసాద్రెడ్డి, శ్రావణ్కుమార్, అనిల్, వెంకటరావులపై కేసులు నమోదు చేశారు. నలుగురు అరెస్ట్కాగా మిగిలిన 8మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. వీరు కాక మరి కొంతమందిపై కూడా కేసు నమోదుచేయాలన్న ఆలోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది. వీరిపై ప్రభుత్వ ఆస్తులధ్వంసం,తదితర కేసులు నమోదుచేశారు. అమృతపథకం పైలాన్ కూల్చివేసిన కేసు ఆలస్యం గానైనా పోలీసులు తిరిగి తోడడంతోపాటు నలుగురిని అరెస్ట్ చేయడంపై పెద్ద చర్చనీయాంశమైంది. అమృత పథకం పైలాన్ ధ్వంసం కేసులో 2వ జాబితాకు సంబంధించి ఇంకెంతమందిపై కేసులు నమోదుచేస్తారో అన్న అనుమాలు పలువురిని పట్టిపీడిస్తున్నాయి.

## ప్రజలతో మమేకం అయినప్పుడే సమస్యల పరిష్కారం

**కోవూరు, మే 5 ప్రభాతవార్త :**



పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా.. ఇంటికే వచ్చిఇస్తు న్నారా పారిశుధ్య కార్మికులు ఈ ప్రాంతాలకు ఏ సమ యంలో.. ఎప్పుడెప్పుడు వస్తారు.. సక్రమంగా వారు విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు సక్రమంగా పారిశుధ్య విషయంలో కార్మికులు రావడం లేదని, అప్పుడప్పుడు మంచినీరు కూడా మురికిగా వస్తాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ కాలనీల్లో పలు ప్రాంతాల్లో సైడు కాలువలు, రహదారులు లేక అనేక అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలతో మమేకం అయినప్పుడే సమస్యలకు పరిష్కారం అవుతుందని, ఆదిశగా సమిష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న 4,5,6 వార్డులను సోమవారం ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యే వస్తేనే పారిశుధ్య కార్యాక్రమాలు చేపట్టడం అనేది సరికాదని, నిరంతరం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు వారి వారి పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించినప్పుడే సార్థకత ఉంటుందన్నారు. ఈ వార్డు పరిధిలోని ప్రతి దగ్గర ఎమ్మెల్యే ఆగి ప్రజలను సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ కాలనీల్లో పలు ప్రాంతాల్లో సైడు కాలువలు, రహదారులు లేక అనేక అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆమె పంచాయతీకి సంబంధించిన అధికారులు, వార్డు సభ్యులతో మాట్లాడుతూ ప్రజలు అడుగుతున్న ఈ సమస్యలకు పరిష్కారం ఏమిటీ.. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ఇటువంటి కాలనీల్లో తరచుగా పర్యటిస్తూ వారు పడుతున్న సమస్యలను మీరు పరిష్కరిస్తే చాలు.. లేకపోతే తన దృష్టికి తీసుకువచ్చినా వాటిని పరిష్కరించేలా తనవంతు చర్యలు తీసుకుం టా మన్నారు. మరలా ఒక నెల తర్వాత వస్తానని.. ఈ లోగా ప్రజల నుంచి ఒక్క సమస్య కూడా ఉందని తన దృష్టికి రాకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు గట్టిగా సూచించారు. ఎమ్మెల్యే వస్తేనే పారి శుధ్యం చేయడం అనేది ప్రజల నుంచి ఉత్పన్నం కాకూబదన్నారు. ఎవరికి కేటాయించిన విధులు, బాధ్య తలు వారు సక్రమంగా నిర్వహిస్తే సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజ ల నుంచి అర్జీలు స్వీకరించారు. తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి, డీఈ మధుసూదన్రెడ్డి, ఏఈ మునిరాజా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య, ఏపీఎం సుబ్బరాజు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ వై. విజయ, వేగూరు సర్పంచ్ అమ రావతి, నేతలు సాయిరెడ్డి, బెల్లంకొండ విజయకుమార్, కోవూరు నీటి సంఘం చైర్మన్ అత్తిపల్లి శివప్ర సాద్రెడ్డి, విజయసాయిరెడ్డి, గోవిందు, టివి కుమార్, కె. చిరంజీవి, గాదిరాజు అశోక్కుమార్, పిచ్చుక మధుసూదన్రావు, తిరుమూరు అశోక్రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్రెడ్డి, జహంగీర్, జనసేన నేతలు అల్తాఫ్, మున్వర్ బాషా, బీజేపీ నేతలు పోలిశెట్టి సుబ్బారావు, గాదిరాజు చక్రవర్తి, తదితరులు ఉన్నారు. గ్రామంలో పలు చోట్ల గుమ్మడికాయల దిష్టి తీస్తూ పూలమాలతో ఎమ్మెల్యేను స్వాగతించారు. సీఐ వి. సుధా కర్రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, ఏఎస్సై శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబాలకు అండగా పర్వత రెడ్డి

**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త**



గత రెండు రోజులుగా రైల్వే అధికారులు నెల్లూరు 52వ డివిజన్ బర్మా షాల్ గుంట రైల్వే ప్రాంతంలో ఉన్న అతి పేద కుటుంబాల ఇళ్లను ఖాళీ చేయమని లేదంటే 6 వ తేదీ రాత్రి జేసీబీలతో తొలగిస్తామని అనౌన్స్ మెంట్ చేయించి హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్తో, ఆర్డిఓ, కమిషనర్లతో మాట్లాడారు.అధికారులను ఒప్పించి పేద వారికి ప్రత్యాంనాయం చూపే వరకు వారిని బలవంతంగా ఖాళీ చేయించ వద్దని కోరారు. కలెక్టర్ స్పందించి అందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా పేదలకు ప్రత్యామ్నాయం చూపేవరకు బాధితుల పక్షాన నిలబడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని బాధితులకు ధైర్యం చెప్పారు. మీడియాతో మాట్లాడారు బర్మాషాల్ గుంట రైల్వే స్థలాల్లో గత 50 సంవత్సరాలుగా 150 కుటుంబాలు కూలి పనులు చేసుకుంటూ ఈ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వంలోనే వీరి ఇళ్ళను తొలగించి ఇక్కడ రైల్వే ట్రాక్ విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు.అనంతరం వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. వీరికి ఆరు అంకణాల ఇళ్ళ స్థలాలు కేటాయించి.. అందులో ఇళ్ళ నిర్మాణాలను 80 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే అర్ధాంతరంగా నిన్నటి రోజున రైల్వే అధికారులు.. వచ్చి మీరు ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్ళిపోవాలి లేదంటే జెసిబిలతో మీ ఇళ్ళను 6 వ తేదీ సాయంత్రం కూల్చేస్తామంటూ పేదలను భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయమన్నారు. నిరుపేదలను ఉన్నపలంగా ఇల్లను కూల్చేసి చేసి వెళ్ళమంటే ఎక్కడికి వెళ్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాధితుల విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడడం కూడా జరిగిందన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయ ఇంటి వసతిని చూపకుండా.. ఖాళీ చేయాలని ఆదేశాలివ్వడం విడ్డూరమన్నారు. సాక్షాత్తు మంత్రి నారాయణ సొంత నియోజకవర్గంలోని పేదలకు అన్యాయం జరుగుతుంటే మంత్రి ఎందుకు స్పందించడం లేదన్నారు. బాధితులకు ఒక నెల సమయం ఇచ్చి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని.. అప్పటి వరకు బాధితులకు టిడ్కో ఇళ్ళను కేటాయించాలాని అధికారులను కోరామని అన్నారు. అందుకు అధికారులు ఒప్పుకున్నారని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరుగదు

**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య**



కూటమి ప్రభుత్వ హయాంలో పేదలకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరుగదని జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నరగ నియోజకవర్గ పరిశీలకులు గునుకుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక 5,52,51 డివిజన్ల పరిధిలో పాతచెక్పోస్టు, బర్మశాలగుంట, రైలుకట్టవీధి రైల్వే స్థలాల్లో నివాసం ఉంటున్న బాధితలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గునుకుల మా ట్లాడుతు రైల్వే అధికారులు ఈ ప్రాంతాలను రెండు రోజుల వ్యవధిలో కాళీ చేయాలని హుక్కుం జారీ చేశారని, సుమారు 50 సంవత్సరాలకు పైగాఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిని ఉన్నపళ ంగా కాళీచేయమనం సరైంది కాదన్నారు. దీనిపై మంత్రి నారాయణ స్పందించి బాదితులకు తాశీల్దార్,మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ఉండేందుకు టిడ్కో ఇళ్లను కేటాయించమన్నారని తెలిపారు. అందరూ బాధితులకు తగిన సదుపాయాలు, మౌళిక వసతులు, ప్రత్యామ్నాయ స్థలాలు చూపించిన తరువాతే కాళీ చేయించటం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాలకు కొద్ది దూరంలో తెల్లవారుజామున కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా ఇల్లను కూల్చిన సంగతి ప్రజలు ఇంకా మరువలేదన్నారు. అరాచకాలకు నిలువెత్తు నిదర్శనం వైకాపా ప్రభుత్వ పాలన అని దుయ్యబట్టారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపిన తరువాతే ఇండ్లు తోలగిచటం తమ కూటమి ప్రభుత్వ వైఖరి అని ఆయన స్పష్టం చేశారు. బాధితులు ఎటువంటి భయాందోళణలకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునుకుల విజయలక్ష్మీ, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్గౌడ్, పట్టన కార్యదర్శి హేమంత్యాదవ్, యాసిన్, శాంభవి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధిలో ఎన్ఎంయూ పోరాటాలు స్ఫూర్తి దాయకం




**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య** ఆర్టీసీ సంస్థ అభివృద్ధికోసం ఎన్ఎంయూ చేస్తున్న పోరాటాలు స్ఫూర్తిదాయకమని ఆర్టీసీ నేషనల్మజూర్ధ్యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఏపీ సివిల్ సప్లై కార్పోరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాబిరామిరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక టౌన్హాలులో ఎన్ఎంయూ జోనల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేమిరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్లో కూడా ఎన్ఎంయూ కార్మికుల అభ్యునతి, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తామన్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతు ఏ కార్మికునికి అన్యాయం జరిగినా తోలుత నిలబడేద్ది తమ యూనియన్ మాత్రమే నని తెలిపారు. కార్మికుల పక్షాన ఇప్పటికే అనేక పోరాటాలు చేసి వారికి న్యాయంజరిగేలా చేశామన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు సాగిస్తునాం కనుకనే తమకు ఆదరణ ఉందని, ప్రధాన యూనియన్గా కొనసాగ గలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదిరాజు అశోక్ కుమార్, కర్తం ప్రతాప్రెడ్డి రమణరాజు, లుక్సన్, బాబురావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీదాను సత్కరించిన అపస్మా నేతలు

**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య**



సోమవారం నెల్లూరుజిల్లా అపస్మా నేతలు శాసనమండలి సభ్యునికగా ఎంపికైన బీదా రవిచంద్రను ఆయన నివాసంతో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అపుస్మా నేతలను బీదాను శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రయివేట్ పాఠశాలల అభివృద్ధికి చేయ్యాల్సిన కార్యక్రమాలు, నిర్వాహకుల ఇబ్బందులు తదితర అంశాలపై వారు చర్చించారు. అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కోశాధికారి కృష్ణా రావు, రాష్ట్రసలహాదారుడు వెంకట్రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాద్రి, నగర అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, కార్య దర్శి రమేష్, నగర కోశాధికారి అభిషేక్రెడ్డి,అవెన్యూ పాఠశాలల అధినేత కృష్ణచైతన్య, పాల్గొన్నారు.

## సెలవుల్లో సమాచారం ఇవ్వలేమంటూ డిఈఓకు వినతి

**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య**



వేసవి సెలవులు జరుగుతున్న దృష్ట్యా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయివేట్ పాఠశాలల నిర్వాహ కులను అడుగుతున్న అనేక సమాచారాలను సకాలంలో ఇవ్వలేకపోతునామని జిల్లా అపస్మా నేతలు పేర్కొన్నారు.ఈ మేరకు వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావుకు సోమవారం అం దించారు. ఈ సందర్భంగా జిల్లా అపస్మా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు వేసవి సెలవులు ఉ న్నందున తమ తమ పాఠశాలల్లో సిబ్బందరూ కూడా సెలవుల్లో ఉన్నారని,దీంతో జిల్లా విద్యాశాఖ అధికా రులు, మండల విద్యాశాఖ అధికారులు అప్పటికప్పుడు అడుగుతున్న అనేక సమాచారాలను సకాలంలో వారికి ఇవ్వలేకపోవటం జరుగుతుందన్నారు. వెసవి సెలవులు పూర్తి అవ్వగానే అధికారులకు వారు అడిగిన అన్నీ సమాచారాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అపస్మా ఉపాధ్యక్షులు వెంకటాద్రి, కోశాధికారి కృష్ణారావు, నగర అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు హరినాథ్కృష్ణ, సురేష్, అవెన్యూ విద్యాసంస్థల అధినేత కృష్ణచైతన్య, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జువేరియాని అభినందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మే 5, ప్రభా తవార్త** పదో తరగతి ఫలితాల్లో నెల్లూరు నవలాకుల గార్డెన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహమ్మద్ జువేరియా 594 మా ర్కులతో సత్తా చాటింది. దీంతో ఆ మెను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, కలెక్ట ర్ క్యాంపు కార్యాలయంలో అభినం దించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని వారు సూచించారు. సామాన్య మధ్యతరగతి కుటుంబనికి చెందిన తండ్రి మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, తల్లి ఖాజా జమీర్ (విద్యాకమిటి ఛైర్మన్, జడ్పిపి హై స్కూల్, నవలాకులతోట)ల ఏకైకా కుమార్తె మహమ్మద్ జువేరియాకి జిల్లాకు మూడోవ స్థానం రావడం తల్లిదండ్రుల ఆనందానికి హద్దు అదుపు లేకుండా పోయింది.

## కనీస వేతనం పెంచాలి




**నెల్లూరు కలెక్టరేట్, మే 5, ప్రభాత వార్త** ఆకాశాన్ని అంటుతున్న ధరలు, పెరుగుతున్న అవసరాలును పరిగణలోకి తీసుకుని కనీస వేతనం నెలకి 35000గా నిర్ణయించాలని ఏఐటియుసి యూనియన్ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించింది. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సెక్రెటరీ దామ అంకయ్య మాట్లాడుతూ కార్మికులకు నెలసరి కనీస వేతనం 35000 నిర్ణయించాలన్నారు. వినిమయ ధరల సూచి మేరకు కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో కనీస వేతనాలు బోర్డును తక్షణమే నియమించాలని కోరారు. కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి కనీస వేతనాలను తక్షణమే ప్రకటించాలని తెలిపారు. కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతంగా నిర్వహించి కనీస వేతన చట్టాల అమలుకు భరోసా కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 12 మాసాలకు పైగా వేతనాల చెల్లింపులు బకాయి పెట్టారని వేతన బకాయిలన్నీ తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీకి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.